ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

సాహితీ చందమామ ''చక్రపాణి "చక్రపాణిగారి సాహితీప్రస్థానం – పరిశీలన

పరిశోధకుడిపేరు: కాపవరపుఅనిల్ బాబు[1]
ఆంధ్రవిశ్వకళాపరిషత్తు, విశాఖపట్టణం, ఫోన్: 8897934202
మెయిల్అడ్రస్: Kaparapuanil8897@gmail.com
పర్యవేక్షకులు: ఆచార్యజర్రాఅప్పారావు[2]
తెలుగుశాఖాధ్యక్షులు,
ఆంధ్రవిశ్వకళాపరిషత్తు, విశాఖపట్టణం

Received: 02/06/2026
Article Accepted: 29/07/2026
Published Online: 30/07/2026
DOI:10.53414/Sahithyatharangini.2026.3.3.68

సారాంశం

తెలుగు కథాసాహిత్యం అనువాద సాహిత్యం చలనచిత్ర, గ్రంథ ప్రచురణ,□రంగాల్లో తనదైన ముద్ర '' సుబ్బారావు {చక్రపాణి} వేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి ఆలూరి వెంకట''నేను సామాన్యుడిని నా వంటి సామాన్యుల కోసం సాహిత్యాన్ని అందిస్తాను''అంటూ సామాన్యుడికి సులభమైన భాషలో ఉత్తమమైన సాహిత్యాన్ని అందించాలనే ఉన్నత ఆశయంతో సాహిత్య రంగంలోకి ప్రవేశించి విశిష్టమైన స్థానాన్ని సంపాదించారు ముఖ్యంగా .

చందమామ పత్రిక ద్వారా బాలసాహిత్యానికి భారతీయ సంస్కృతి సంప్రదాయాల ప్రచారానికి, ఆయన చేసిన సేవలు చిర స్మరణీయమైనవి పత్రికా,గ్రంథకర్తగా ,అనువాదకుడిగా. ప్రతి రంగంలోను అంకిత భావంతో కృషి చేసి,విమర్శకుడిగా,సినీ నిర్మాతగా,సంపాదకుడిగా ''విజయా''లను సాధించారు తన వ్యక్తిగత కష్టాలను అధిగమిస్తూ సమాజానికి సృజనాత్మకమైన. నిరక్షరాస్య .విలువలతో కూడిన చలన చిత్రాలను అందించారు,రచనలుత మత, కుల , మూఢనమ్మకాలు ప్రబలంగా ఉన్నటువంటి ఆ కాలం లోనే తన రచనలు సినిమాలు,వివక్షలు ,ధర్మ నిరతి .ద్వారా సామాజిక చైతన్యాన్ని పెంపొందించి అభ్యుదయ భావజాలాన్ని వ్యాప్తి చేశారు సామాజికన్యాయమానవతాదృక్పథం,శ్రేయోభిలాష వంటి విలువలు ఆయన జీవితానికి ఆధారాలుగానిలిచాయి'' ఈ పరిశోధనా వ్యాసంలో .సాహితీ చందమామ ''చక్రపాణి చక్రపాణిగారి -'' ''సాహితీ ప్రస్థానం పరిశీలన అనే అంశాన్ని విశ్లేషిస్తూ చక్రపాణిగారి వ్యక్తిత్వం సాహితీ,

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

పత్రికా సంపాదకత్వం చందమామ సంచాలకుడిగా ఆయన అందించిన, అనువాద సేవ,ప్రస్థానం , చలన చిత్ర రంగంలో ఆయన కృషి.సేవలుచక్రపాణి గారి విమర్శనా దృక్పథం సమాజం పై ప్రభావం, వంటి అంశాలు చర్చించడం జరిగింద

కీలక పదాలు: ఆలూరి వెంకట సుబ్బారావు (చక్రపాణి), చక్రపాణి, సంచారి, విహారి, పనిలేని మంగలి, పాత మంగలి, చక్కన్న, విజయ చక్రం, చందమామ, అమృత భాండం. అనువాద సాహిత్యం, చలనచిత్ర రంగం

1.చక్రపాణి జననం

చక్రపాణి గారు (ఆలూరి వెంకట సుబ్బారావు) ఆంధ్రా ప్యారిస్‌గా ప్రసిద్ధి చెందిన గుంటూరు జిల్లా తెనాలి తాలూకాలోని ఐతానగరంలో 1908 ఆగస్టు 5న ఒక మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు గురవయ్య, వెంకమ్మ. చక్రపాణి గారి అసలు పేరు వెంకట సుబ్బారావు. అనంతరం సాహిత్య, పత్రికా రంగాలలో చక్రపాణి అనే కలం పేరుతో ప్రసిద్ధి చెందారు.

2.విద్యాభ్యాసం

చక్రపాణి గారు తన ప్రాథమిక విద్యను ఐతానగరంలోని తమ ఇంటికి సమీపంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో అభ్యసించి ఐదో తరగతి వరకు పూర్తి చేశారు. అనంతరం తెనాలిలోని తాలూకా హైస్కూల్‌లో ఫస్ట్ ఫారంలో చేరి ఎస్.ఎస్.ఎల్.సి. విద్యను పూర్తిచేశారు.మన విశ్వవిద్యాలయాలు రత్నాలను రాళ్లుగా మార్చుతాయనే భయం చేత వాటి ఛాయలకు పోలేదు.అయినప్పటికి స్వయంకృషితో హిందీ, బెంగాలీ భాషల్లో పట్టు సంపాదించి ఆ భాషల్లోని కథల్ని, నవలల్ని తెలుగు భాషలోకి ఇది తెలుగు రచనే అని పాఠకులు భావించేంత సహజంగా అనువదించిన బహు ముఖ ప్రజ్ఞాశాలి.ఆలూరి వెంకట సుబ్బారావు గారు(చక్రపాణి).

3. హిందీ భాషాభ్యాసం

తెనాలిలో జాతీయోద్యమ ప్రభావంతో వందలాది మంది యువకులు స్వాతంత్ర్య సమరంలో పాల్గొని జైలు పాలయ్యారు. ఆ ఉద్యమ ప్రభావం యువతలో జాతీయ చైతన్యాన్ని పెంపొందించింది. అప్పటికే జాతీయోద్యమంలో చురుకుగా పాల్గొన్న కృష్ణాజిల్లా కనుమూరు గ్రామానికి చెందిన ఎలమంచిలి వెంకటప్పయ్య గారు ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించారు. అనంతరం 1934లో

తెనాలి సమీపంలోని ఐతానగరంలో పాకలు వేసి ఉచిత హిందీ పాఠశాలను స్థాపించి హిందీ భాషా ప్రచారానికి శ్రీకారం చుట్టారు.జాతీయోద్యమ స్ఫూర్తితో ప్రేరణ పొందిన ఆలూరి వెంకట సుబ్బారావు (తరువాతి కాలంలో చక్రపాణి) ఆ హిందీ పాఠశాలలో చేరి హిందీ భాషను అభ్యసించడం ప్రారంభించారు. కొద్దికాలంలోనే హిందీ భాషలో మంచి పట్టు సాధించి, హిందీ గ్రంథాలు, పత్రికలను ఆసక్తిగా చదివే అలవాటు పెంపొందించుకున్నారు. ఈ అధ్యయనం ఆయనలో సాహిత్యాభిరుచిని మరింత పెంచింది. అదే కాలంలో కథారచన, అనువాద రచనల పట్ల ఆసక్తి కనబరిచి హిందీ కథలను తెలుగులోకి అనువదించడం ప్రారంభించారు.

చక్రపాణి తొలినాళ్లలో హిందీ నుంచి అనువదించిన కథలను చిత్రగుప్త, వినోదిని వంటి పత్రికలకు పంపేవారు. ఆయన పంపిన దాదాపు ప్రతి అనువాదం ప్రచురితమవడంతో రచయితగా ఆయనకు విశేషమైన ప్రోత్సాహం లభించింది. ఈ ప్రారంభ విజయాలు ఆయనలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, సాహిత్యరంగంలో మరింత చురుకుగా పనిచేయడానికి ప్రేరణనిచ్చాయి.

ఒక సందర్భంలో ప్రముఖ హిందీ పండితుడు వ్రజనందన శర్మ గారు ఉచిత హిందీ పాఠశాలను సందర్శించారు. ఆ సందర్భంగా సుబ్బారావు గారి రచనా కుతూహలం, కథా రచనా నైపుణ్యాన్ని గుర్తించి, ఆయన "చక్రపాణి" అనే కలం పేరుతో రచనలు చేయాలని సూచించారు. శర్మ గారి సూచనను స్వీకరించిన సుబ్బారావు అప్పటి నుంచి "చక్రపాణి"
అనే కలం పేరుతో రచనలు చేయడం ప్రారంభించారు. అనంతరం అదే పేరుతో తెలుగు సాహిత్యరంగంలో విశిష్ట స్థానాన్ని సంపాదించి చిరస్థాయిగా గుర్తింపు పొందారు.

3.1 చక్రపాణి అనువాద సాహిత్యం

ఆలూరి వెంకట సుబ్బారావు చక్రపాణిగా పరివర్తనం చెందిన తరువాత నిరంతరం రచనా వ్యాసంగాన్ని కొనసాగించారు. సమకాలీన హిందీ సాహిత్యాన్ని లోతుగా అధ్యయనం చేసిన ఆయన జీవితంలో 1934 సంవత్సరం ఒక కీలక మలుపుగా నిలిచింది. ఆ సంవత్సరంలో ఆయనకు క్షయవ్యాధి (టీ.బీ.) సోకినట్లు నిర్ధారణ అయింది. ఆ కాలంలో చిత్తూరు జిల్లా మదనపల్లిలోని ఆరోగ్యవరం టి.బి. శానిటోరియం ప్రసిద్ధి చెందింది. అందువల్ల 1935లో చక్రపాణి అక్కడ చికిత్స కోసం చేరారు. వైద్యులు చికిత్సలో భాగంగా శస్త్రచికిత్స నిర్వహించి ఒక ఊపిరితిత్తిని తొలగించారు. అయినప్పటికీ ఈ అనారోగ్యం ఆయన సాహిత్యసేవకు ఏమాత్రం ఆటంకం కలిగించలేదు.

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

మదనపల్లి ఆరోగ్యవరం ఆసుపత్రికి దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి రోగులు వచ్చేవారు. ఆ సమయంలో కలకత్తా నుంచి చికిత్స నిమిత్తం వచ్చిన ఒక బెంగాలీ బాబుతో ఏర్పడిన స్నేహం చక్రపాణి జీవితాన్ని కొత్త దిశగా మలిచింది. ఆయన ప్రోత్సాహంతో చక్రపాణికి బెంగాలీ భాష నేర్చుకోవాలనే ఆసక్తి కలిగింది. కేవలం మూడు నెలల్లోనే బెంగాలీ భాషపై మంచి పట్టు సాధించారు. అనంతరం బి.ఎస్. రామారావు సహకారంతో కోల్‌కతా నుంచి బెంగాలీ పుస్తకాలు, పత్రికలు తెప్పించుకొని విస్తృతంగా అధ్యయనం చేశారు.
ఈ అధ్యయనం ద్వారా బంకిం చంద్ర చటర్జీ, శరత్ చంద్ర చటోపాధ్యాయ రచనలపై ఆయనకు విశేష అభిమానం పెరిగింది. ముఖ్యంగా శరత్ చంద్ర రచనలను తెలుగులోకి అనువదించి తెలుగు పాఠకులకు అందించారు.

అనువదించిన రచనలు:

1. వాగ్దత్త
2. సుభద
3. పల్లీయులు
4. చంద్రనాథ్
5. దేవదాసు
6. పరిణీత
7. నవవిధాన్
8. బడదీది
9. పతివ్రత
10. హేమాంగిని
11. సంస్కృతి
12. మావారు
13. కాశీనాథ్
14. మహేశుడు (కథలు)
15. నారీర్ మూల్య (వ్యాసం)

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

వీటిలో వాగ్దత్త, పల్లీయులు, దేవదాసు నవలలు విశేష ప్రజాదరణ పొందాయి. వేలూరి శివరామశాస్త్రి చక్రపాణి అనువాదాలను చదివిన వేలూరి శివరామశాస్త్రి గారు మీ అనువాదం చదువుతుంటే మీరు చాలా కాలం బెంగాలీ కుటుంబాలతో కలిసి ఉన్నట్లుగా అనిపించింది. నేను చేసినా మీ అనువాదం లాగా లేదు. అని చక్రపాణి గారి అనువాద పటిమను ప్రశంసించారు. తెలుగు నవలా రచయితల్లో కొందరి పేర్లు చెప్పమంటే చలం, గోపీచంద్, కొడవటిగంటి, శరత్ అని పాఠకులు తెలుగు నవలా రచయితల్లో ఒకరిగా శరత్ గారిని చెప్పేంతగా ఆయన రచనలు జనాదరణ పొందాయి. దీనికి కారణం చక్రపాణి గారు అనువాదాలలో చూపిన అసాధారణ శైలీవిన్యాసం మరియు తెలుగు నుడికారం అని చెప్పడం అతిశయోక్తి కాదు.

3.2 చక్రపాణి గారి కథా సాహిత్యం

చక్రపాణి గారు ఒకవైపు బెంగాలీ భాష నుంచి అనువాద రచనలు చేస్తూనే, మరోవైపు 1935–1945 మధ్యకాలంలో స్వతంత్ర కథారచయితగా తన ప్రతిభను చాటుకున్నారు. ఆయన రచించిన కథాసంపుటాలలో పాత మంగలి మరియు తోకచుక్క (వ్యంగ్య కథల సంపుటి) విశేష ప్రాచుర్యం పొందాయి.

పాత మంగలి కథాసంపుటిలో పాత మంగలి, విడాకుల తదియ, కాకి–నక్క, ఉగ్గు బాల సంస్కారం, రజ్జుసర్పం, అమాయకపు పిల్లలు, లంచగొండి, ప్లీడరిజమ్ వర్సెస్ రౌడీయిజమ్, దివ్యదృష్టి మొదలైన కథలు ఉన్నాయి. ఈ కథలు చిత్రగుప్త, ప్రజాబంధు, ఆంధ్రపత్రిక వంటి ప్రముఖ పత్రికల్లో ప్రచురితమై పాఠకుల ప్రశంసలు పొందాయి.

అనువాద రచనల ద్వారా వచ్చిన అనుభవం చక్రపాణి గారి రచనా శైలికి బలమైన పునాది అయింది. గురజాడ అప్పారావు, శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి, చింతా దీక్షితులు వంటి ప్రముఖ రచయితల కథలను అధ్యయనం చేసి, కథా నిర్మాణానికి అవసరమైన శైలి, శిల్పం, వస్త్వైక్యత,సంక్షిప్తత వంటి లక్షణాలను అలవర్చుకున్నారు. ఫలితంగా ఆయన కథలు సహజమైన భాష, సూటిదనం, స్పష్టమైన సందేశంతో ప్రత్యేక గుర్తింపు పొందాయి.

చక్రపాణి రచించిన కాలంలో తెలుగు సాహిత్యంలో ఛాయావాదం, మార్మికవాదం, దళితవాదం, స్త్రీవాదం వంటి భావజాలాల ప్రభావం ఇంకా విస్తరించలేదు. అందువల్ల ఆయన ఎలాంటి సిద్ధాంతాల ప్రభావానికి లోనుకాకుండా, తాను చెప్పదలచుకున్న విషయాన్ని నేరుగా, సరళంగా కథ రూపంలో

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

వ్యక్తీకరించారు.చక్రపాణి గారి కథల ముఖ్య లక్షణం సంక్షిప్తత. ఆయన రాసిన ఏ కథ కూడా సాధారణంగా పది పేజీలకు మించదు; ఐదు పేజీల పరిధిలోనే ప్రభావవంతమైన కథను రాయడం చక్రపాణి గారికి సరదా అది ఆయన ప్రత్యేక నైపుణ్యం. ప్రతి కథలో శిల్పసౌందర్యం, సామాజిక ప్రయోజనం, లక్ష్యసిద్ధి, లక్ష్యశుద్ధి, సమగ్రత (టోటాలిటీ) స్పష్టంగా కనిపిస్తాయి.హాస్యం, వ్యంగ్యం చక్రపాణి కథల ప్రధాన ఆకర్షణ. ఆయన ఏ విషయాన్నైనా సరదాగా చెప్పగలిగినా, ఆ సరదా వెనుక ఒక సామాజిక సందేశాన్ని అంతర్లీనంగా అందించేవారు. కథలోని వస్తువుకు అనుగుణంగా భాషను, శైలిని మార్చడం ఆయన రచనా వైశిష్ట్యం. ఆధ్యాత్మిక కథల్లో వైదిక పరిభాష, కుటుంబ కథల్లో మధ్యతరగతి జీవన భాష, వ్యవసాయ నేపథ్య కథల్లో రైతుల వాడుక పదజాలాన్ని సందర్భానుసారంగా వినియోగించి కథలకు సహజత్వాన్ని తీసుకొచ్చారు.చక్రపాణి గారు ఏ కథనూ లక్ష్యం లేకుండా రాయలేదు. సమాజానికి ఉపయోగపడే విలువలను పాఠకులకు చేరవేయడమే ఆయన రచనల ప్రధాన ఉద్దేశ్యం. "మంచి చెప్పడం మన వంతు; దానిని గ్రహించడం అవతలివారి వంతు" అనే తత్వాన్ని ఆయన తన కథా సాహిత్యమంతటా ఆచరణలో పెట్టారు. అందువల్ల ఆయన కథలు కేవలం వినోదాన్ని మాత్రమే కాకుండా, నైతిక విలువలను, సామాజిక చైతన్యాన్ని పెంపొందించే ఉత్తమ సాహిత్యంగా నిలిచాయి.

3.3 పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టించిన చక్రపాణి

చక్రపాణి గారికి నవీన సాహిత్యం అంటేవిశేష అభిమానం. నవీన సాహిత్యాన్ని పత్రికలు పెంచి పోషిస్తున్నాయని , నవీన సాహిత్యాన్ని ప్రోత్సహించడంలో పత్రికల పాత్ర అత్యంత ముఖ్యమని ఆయన గాఢంగా విశ్వసించేవారు. అందుకే చేతికందిన ప్రతి పత్రికను కొనేవారు.దాని ఆనుపానులు పరిశీలించేవారు.

తెనాలి నుంచి పుస్తక ప్రచురణలు నిర్వహిస్తున్న కాలంలో "విహారి" అనే మాసపత్రికను ప్రారంభించారు. ప్రముఖ సాహితీవేత్త జి.వి. కృష్ణారావు ఈ పత్రికకు సహాయ సంపాదకుడిగా వ్యవహరించారు. ఈ పత్రిక ద్వారా యువ రచయితలకు విస్తృత అవకాశాలు కల్పించి, వారి రచనలను అధిక సంఖ్యలో ప్రచురించారు.

తదుపరి "సంచారి" అనే మరో మాసపత్రికను ప్రారంభించారు. దీనికి రాడికల్ హ్యూమనిస్ట్ ఉద్యమాభిమాని పి.వి. సుబ్బారావు సహకారం అందించారు. అనంతరం 1935లో "యువ"

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

మాసపత్రికను కొడవటిగంటి కుటుంబరావు సంపాదకత్వంలో ప్రారంభించారు. 1946 నుండి ఈ పత్రిక చెన్నై నుంచి ప్రచురించబడగా, 1959లో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుంచి ప్రచురణ కొనసాగింది.
"యువ" మాసపత్రికలో సాహిత్య అంశాలతో పాటు రాజకీయ, సామాజిక అవగాహన పెంపొందించే వ్యాసాలు ప్రచురించబడేవి. ఇందులోని "పనిలేని మంగలి" వ్యాసపరంపర ప్రత్యేక ఆదరణ పొందింది.1941–1943 మధ్యకాలంలో వెలువడిన "ఆంధ్రజ్యోతి" మాసపత్రికను మిత్రుడు బి. నాగిరెడ్డి సహకారంతో 1945లో పునఃప్రారంభించారు. తెలుగు సాహిత్యంలో ఖాసా సుబ్బారావు, మల్లాది, కొడవటిగంటి కుటుంబరావు, చలం వంటి ప్రముఖ రచయితల రచనలను ప్రచురించి వారి అభ్యున్నతికి తోడ్పడ్డారు.
1947 జులైలో మిత్రుడు బి. నాగిరెడ్డి సహకారంతో "చందమామ" మాసపత్రికను ప్రారంభించారు. ఇది బాల సాహిత్యానికి అమృతభాండం వంటి పత్రిక బాలల విజ్ఞాన వికాసం, భాషాభివృద్ధి, నైతిక విలువల పెంపొందింపే దీని ప్రధాన లక్ష్యం. 1947 లో ప్రారంభించబడిన ఈ పత్రిక తొలుత తెలుగు ,తమిళ భాషల్లోనే వెలువడేది. తర్వాత కాలంలో అశేష జనాదరణ పొంది మొత్తం 13 భాషల్లో ప్రచురితమై భారతీయ బాలలకు భాషా బేధం లేకుండా వినోదాన్ని, విజ్ఞానాన్ని అందిస్తూ జాతీయ సమగ్రతకు తోడ్పడింది. 2012 సంవత్సరంలో అనివార్య కారణాలు వల్ల చందమామ పత్రిక తన ప్రస్థానాన్ని ముగించింది.
1952 సెప్టెంబర్లో "కినిమా" మాసపత్రికను చందమామ పబ్లికేషన్స్ నుంచి ప్రారంభించారు. ఈ పత్రిక సినిమా రంగానికి ప్రచార సాధనంగా కూడా ఉపయోగపడింది. ఇందులో చలనచిత్రాలు యొక్క విషయాలను మరియు చిత్రాలను గురించిన సద్విమర్శలను ప్రచురించేవారు.అయితే 1955 ఏప్రిల్ లో ఈ పత్రిక ఆగిపోయింది.చక్రపాణి గారి పత్రికా నిర్వహణ తీరు ఆదర్శప్రాయమైనది. పత్రికలను సచిత్రంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దడంలో, అచ్చు తప్పులు లేకుండా ప్రచురించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపేవారు. రచయితలకు పారితోషికం చెల్లించే సత్సంప్రదాయాన్ని నెలకొల్పిన సంపాదకులలో చక్రపాణి గారు ప్రముఖులు. ఆయన దృష్టిలో పత్రికా నిర్వహణలో పాఠకుడే ప్రధాన లక్ష్యం.
3.4 చలన చిత్ర రంగంలో ''విజయ''చక్రంగా చక్రపాణి
చక్రపాణి గారు గ్రంథ ముద్రణల నిమిత్తం అప్పుడప్పుడు చెన్నైలోని బి.యన్.కె ప్రెస్సుకు వెళ్తుండే వారు అక్కడే ఆయనకు సినీ నిర్మాత ,దర్శకుడు అయిన బి.యన్ రెడ్డి గారితో పరిచయం ఏర్పడింది.

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

అలా కాలక్రమంలో ఇంకొందరు సినీ ప్రముఖులతో కూడా పరిచయాలు పెరిగాయి.చక్రపాణి గారి పాండిత్యంగురించి తెలిసిన దర్శకుడు పి.పుల్లయ్యగారు తాను తీస్తున్న''ధర్మపత్ని'' మాటలు రాయవలసిందిగా కోరారు. అలా ఆయన కోరిక మేరకు1941లో విడుదలైన ధర్మపత్నిచిత్రానికి తొలిసారిగా మాటలు రాశారు చక్రపాణి.

చక్రపాణి గారు గ్రంథ ముద్రణలో తలమునకలై ఉన్న సమయంలో చలనచిత్ర దర్శకులు బి.యన్. రెడ్డి గారు తమ మిత్రుడు సినీ దర్శకుడు అయిన కె.వి. రెడ్డి గారి ద్వారా స్వర్గసీమ చలనచిత్రం ఇతివృత్తాన్ని చెప్పి కథను రాయవలసిందిగా చక్రపాణి గారిని కోరారు. అయితే ముందు దీనికి ఆయన ఒప్పుకోలేదు. కె.వి. రెడ్డి గారి బలవంతం మీద 1944లో స్వర్గసీమ సినిమా కథను రాశారు. 1945లో ఈ చిత్రం విడుదలై విజయవంతం అయింది. చక్రపాణి గారికి సినీ రచయితగా గుర్తింపు లభించింది. అప్పటినుంచి చక్రపాణి సినీ రచయితగా, స్క్రీన్ ప్లే రచయితగా చలనచిత్ర రంగంలో స్థిరపడ్డారు.
1950లో "విజయా" సంస్థలో వచ్చిన తొలి చిత్రం "షావుకారు"కు మిత్రుడు నాగిరెడ్డితో పాటు సహనిర్మాతగా ఉంటూ కథ, సంభాషణలు రాశారు. 1952లో "పెళ్లి చేసి చూడు" చిత్రానికి కథ, మాటలు; 1955లో "మిస్సమ్మ" చిత్రానికి కథ, మాటలు; 1962లో "గుండమ్మ కథ"సినిమాకు కథ 1959 అప్పు చేసి పప్పు కూడు చిత్రానికి స్క్రీన్ ప్లే రాశారు. 1971లో "సి.ఐ.డి." చిత్రానికి స్క్రీన్ ప్లే రాశారు.
ఈ విధంగా 1950 నుంచి 1974 వరకు వచ్చిన విజయవారి చిత్రాలకు సహనిర్మాతగా ఉంటూ కథ, సంభాషణలు, స్క్రీన్ ప్లే వంటి కీలక బాధ్యతలు తీసుకొని ఆ చిత్రాలు అజరామరంగా నిలిచిపోవడానికి కారకులయ్యారు. తాము నిర్మించిన చిత్రానికి ఎవరు కథ, స్క్రీన్ ప్లే, సంభాషణలు రాసినా అందులో చక్రపాణి గారి పాత్ర అంతర్లీనంగా ఉండేది.చక్రపాణి గారి సునిశిత పరిశీలన, రాజీ పడని వ్యక్తిత్వం, పని పట్ల ఆయనకున్న అంకితభావం వంటి లక్షణాల వల్ల నాగిరెడ్డి గారు చక్రపాణిని మిత్రునిగానే కాక తన గురువుగా భావించేవారు. ముద్దుగా ఆయనను "చక్కన్న"గా పిలుచుకునేవారు.

ముగింపు

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

చక్రపాణి గారు ఏదిచెప్పినా ధ్వన్యాత్మకంగా చెప్పేవారు.కథలురచించినా,అనువాదాలు చేసినా, పత్రికలను నిర్వహించినా, సినిమాలను నిర్మించినా మధ్యతరగతి కుటుంబాల జీవితాన్నే కేంద్రబిందువుగా తీసుకొని, మానవ సంబంధాలకు విశేష ప్రాధాన్యం ఇస్తూ ఉన్నత జీవన విలువలను ప్రతిబింబించారు."మనం చేసింది జనం చూడాలనే తత్వం కాదు; జనం కోరేది మనం చేయాలి"అనే దృక్పథంతో ఆయన తన రచనా, జీవితాన్ని కొనసాగించారు.

వ్యక్తిగా చక్రపాణి గారు మహోన్నతులు. ఆయనలో అహంకారానికి, ఆత్మస్తుతికి స్థానం లేదు. మొదటి నుంచే భౌతికవాద దృక్పథాన్ని అవలంబించిన ఆయన ఆధ్యాత్మిక విషయాలు, కర్మకాండల పట్ల ప్రత్యేక ఆసక్తి చూపలేదు. అయితే, ఇతరుల దైవచింతనను ఎప్పుడూ వ్యతిరేకించలేదు. దైవభక్తి అనేది వ్యక్తిగత విశ్వాసమని ఆయన నమ్మకం. మనస్సాక్షినే పరమ ప్రమాణంగా భావించి, తన నమ్మకాల పట్ల ఎల్లప్పుడూ దృఢంగా నిలిచారు.

"మనం చేసే పని సక్రమంగా ఉండాలి; ఫలితం దానంతట అదే వస్తుంది"అనే విశ్వాసాన్ని ఆయన జీవితాంతం ఆచరించారు. ఈ భావన భగవద్గీతలోని**"కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన"**అనే మహావాక్యానికి ఎంతో దగ్గరగా ఉంటుంది. కర్తవ్యనిర్వహణనే పరమ ధర్మంగా భావించిన ఆయన జీవితం నేటి తరాలకు కూడా ఆదర్శప్రాయంగా నిలుస్తుంది.ఈ విధంగా ఉన్నత విలువలకు కట్టుబడి సాహితీవేత్తగా, పత్రికా సంపాదకుడిగా, సినీ నిర్మాతగా తెలుగు సమాజానికి విశిష్ట సేవలందించిన చక్రపాణి గారు అన్ని రంగాల్లో కృతకృత్యులయ్యారు. 1975 సెప్టెంబరు 24వ తేదీ తెల్లవారురుఝామున 4.15 గంటలకు విజయా నర్సింగ్ హోమ్‌లో ఆయన పరమపదించారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన సాహిత్యం, పత్రికారంగ సేవలు, చలనచిత్రాలు, జీవన విలువలు తెలుగు ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. తెలుగు సంస్కృతి, సాహిత్యం, సినీరంగ చరిత్రలో చక్రపాణి గారి పేరు చిరస్మరణీయంగా నిలిచి, భావితరాలకు స్ఫూర్తిదాయకంగా వెలుగొందుతూనే ఉంటుంది.

ఆధార గ్రంథాలు

చక్రపాణి- వెలగా వెంకటప్పయ్య
చక్రపాణి విజయపతాక – చక్రపాణి శతజయంతి సంచిక (1908–2008)-వెలగావెంకటప్పయ్య
నాన్నతో నేను- విశ్వం

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

జ్ఞాపకాల పందిరి – బి.నాగిరెడ్డి